నియామకం


హరీష్‌రెడ్డి

మన్సూరాబాద్: బీజేపీ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా సెంట్రల్ బ్యాంక్‌కాలనీకి చెందిన మునగాల హరీష్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా పార్టీ నేతలకు కృతజ్ఞతలు అన్నారు. డివిజన్‌లో పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సన్మానాలు బాధ్యతలను పెంచుతాయి


సంరెడ్డి సురేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న కిషన్‌రెడ్డి

సైదాబాద్: సన్మానాలు మన బాధ్యతలను మరింత పెంచుతాయని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నగరంలోని స్టాన్లీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన లోక్ మాంథన్–2024 సక్సెస్ మీట్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హాజరై లోక్ మాంథన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించిన సంరెడ్డి సురేందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి


మాట్లాడుతున్న చంద్రశేఖర్‌యాదవ్

హస్తినాపురం: కాలనీలో మౌలిక వసతులు కల్పించి కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీ ప్రధాన కార్యదర్శి వంగూరి చంద్రశేఖర్‌యాదవ్ అన్నారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కాలనీలోని కమ్యూని టీహాల్లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలోని పార్కు సమస్యను హైడ్రా దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అదే విధంగా కాలనీ లేఅవుట్ ప్రకారం 40 ఫీట్ల రోడ్డు ఉండాలి, కానీ.. 30 ఫీట్ల రోడ్డు మాత్రమే ఉందని, ఈ విషయంపై కూడా హైడ్రాకు ఫిర్యాదు చేయడానికి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీనివాస్‌రెడ్డి, పర్వత్‌కుమార్ యాదవ్, కొండల్‌రెడ్డి, భరత్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, తులసిరామ్‌నాయక్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం


నరేందర్‌రెడ్డి


సత్యనారాయణ

మన్సూరాబాద్: సర్వేలు గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఎల్‌బీనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ బూడిద నరేందర్ రెడ్డి (1979బ్యాచ్), ఉపాధ్యక్షుడిగా రమణా రెడ్డి (1981బ్యాచ్), ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ(1975బ్యాచ్), కోశాధికారిగా పురుషోత్తం (1984బ్యాచ్), సంయుక్త కార్యదర్శులుగా విజయరావు, మోహన్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వనస్థలిపురం: మంచిర్యాలలో ఈ నెల 24న జరిగే ఐక్యతా సభను విజయవంతం చేయాలని పీఓడబ్ల్యూయూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనసూయ పిలుపునిచ్చారు. ఆదివారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి వద్ద రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐక్యతా సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత, అఖిల, శారద, లక్ష్మమ్మ, చంద్రమ్మ, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

ఆక్రమణలు ఆపేదెవరు?

కుంచించుకుపోతున్న రహదారులు, సర్వీస్‌రోడ్లు

- ఇక్కట్లు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

చైతన్యపురి: చిరువ్యాపారులు, తోపుడు బండ్ల ఆక్రమణలతో సర్వీస్ రోడ్లు కుంచించుకుపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోడ్ల ఆక్రమణలతో కనీసం పాదచారులు నడిచేందుకు దారి లేకపోవడం దారుణం. చైతన్యపురి చౌరస్తా నుంచి కొత్తపేట బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాయం వరకు ఉన్న సర్వీస్ రోడ్డు, మెట్రో స్టేషన్ పరిసరాలు, ఓమ్ని ఆసుపత్రి నుంచి నాగోలు వెళ్లే రహదారులతో పాటు విజయవాడ జాతీయ రహదారి వెంట పండ్లు, కూరగాయల వ్యాపారులు రోడ్లను ఆక్రమించుకుని వ్యాపారాలు కొనసాగిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

చైతన్యపురి మెట్రో స్టేషన్ వద్ద రోడ్డు మధ్యలో వ్యాపారాలు



కొత్తపేట నుంచి నాగోలు వెళ్లే రహదారి పక్కనే డీసీఎంలో వ్యాపారాలు

అంబులెన్స్‌కూ దారి ఉండదు..

చైతన్యపురి మెట్రోస్టేషన్, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే సర్వీస్ రోడ్డులో ఇష్టానుసారంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ప్రభాత్‌నగర్, సత్యనారాయణపురం, మారుతీనగర్, సాయినగర్, ఫణిగిరి కాలనీ తదితర ప్రాంతాలకు ప్రయాణించే ద్విచక్రవాహనదారులు, కార్లు, పాదచారులు ఈ సర్వీస్ రోడ్డు గుండానే ఆయా కాలనీల్లోకి వెళ్లాల్సి ఉంటుంది. నాగోలు ప్రధాన రహదారి పక్కన డీసీఎంలు, ఆటోలు నిలిపి చిరు వ్యాపారులకు పండ్లు విక్రయిస్తుండటంతో ఉదయం వేళల్లో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సర్వీస్ రోడ్డు ఆక్రమణలకు గురి కావటంతో అత్యవసర పరిస్థితిల్లో పోలీస్ వాహనం, అంబులెన్స్‌కు కూడా దారి ఉండటం లేదు. రద్దీ ఉండే సమయాల్లో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఫుట్‌పాత్‌ను ఆక్రమించుకోవటమే కాక కొందరు సర్వీస్ రోడ్డుపైనే తమ వస్తువులు పెట్టుకుని వ్యాపారాలు కొనసాగించటంతో సమస్య మరింత జఠిలంగా మారుతోంది. సర్వీస్ రోడ్ల ఆక్రమించుకోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కనీసం జీహెచ్‌ఎంసీ అధికారులు కానీ, లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ అధికారులు కానీ పట్టించుకోవటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాలినడక సాగించలేని దుస్థితి..



చైతన్యపురి చౌరస్తా నుంచి కొత్తపేట క్రాస్ రోడ్డు వరకు ఉన్న సర్వీసు రోడ్ల ఆక్రమణలకు కుంచించుకుపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సాయంత్రం ఈ సర్వీస్ రోడ్డులో కనీసం కాలినడక సాగించడం కష్టంగా ఉంటుంది. కార్లు, ద్విచక్ర వాహనాలు నడపటం అంటే పద్మవ్యూహంలోకి వెళ్లినంత పని అవుతుంది. చలాన్‌లకే పరిమితమైన ట్రాఫిక్ అధికారులు ట్రాఫిక్ జామ్‌పై దృష్టి పెట్టడం లేదు.

– రాజమోహన్‌రాజు, చైతన్యపురి కాలనీ

తూతూ మంత్రంగా చర్యలు..

పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు మాత్రమే ట్రాఫిక్, జీహెచ్‌ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తుంటారు. ఆరు నెలల క్రితం జాతీయ రహదారి, సర్వీస్ రోడ్డు, నాగోల్ రోడ్ల వాహనాలను తొలగించి ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహించి చర్యలు తీసుకున్నారు. ఆ సమయంలో కాలనీల ప్రజలు ట్రాఫిక్ అధికారుల చర్యల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అయితే అప్పటి అధికారులు బదిలీ కావటం, కొత్తగా వచ్చిన ట్రాఫిక్ అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టకపోవటంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. చలాన్లు వేయటం, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలపై పెట్టే శ్రద్ధ రోడ్ల ఆక్రమణలపై ఎందుకు పెట్టడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.


నాగోలు నుంచి కొత్తపేట వచ్చే ప్రధాన రహదారిలో..

సమస్యల పరిష్కారానికి పోరాడాలి


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

మన్సూరాబాద్: విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఎల్‌బీనగర్ నియోజకవర్గ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి చింతలకుంటలోని ప్రలవిగార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మధుసూధనాచారి, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్మోహనచారి హాజరై మాట్లాడారు. సంఘం సభ్యులు ఐక్యతతో ఉండి సమస్యలపై పోరాటం చేయాలన్నారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షుడిగా అందోజు శ్రీనివాసాచారి, గౌరవ అధ్యక్షుడు నాగోలు రామాచారి, ప్రధాన కార్యదర్శిగా కొండోజు వేణుచారి, కార్యనిర్వహణ అధికారిగా పడకంటి వెంకటాచారి, కోశాధికారిగా బొల్లోజు నర్సింహాచారి, ప్రచార కార్యదర్శిగా దార్ల జంగయ్యాచారి, చంద్రోఖరచారి ప్రమాణ స్వీకారం చేసి, నూతన కేలండర్‌ను ఆవిష్కరించారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు..

టమాటా రూ.11, వంకాయ రూ.28, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.32, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.28, ఉల్లిగడ్డ రూ.34, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.18, సొరకాయ రూ11, పొట్లకాయ రూ.15, అరటికాయ రూ.10, చిక్కుడుకాయ రూ.45, చామగడ్డ రూ.40, మునగ రూ.85, చిలుకడ దుంప రూ.65, బీట్‌రూట్ రూ.25, కీర రూ.35, బీన్స్ రూ.45, క్యాప్సికమ్ రూ.45. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

సంస్కృత భాషను కాపాడుకోవాలి


హైకోర్టు జడ్జి మాధవిదేవిని సన్మానిస్తున్న నిర్వాహకులు

మలక్‌పేట: భారతీయతకు మూలమైన సంస్కృత భాషను కాపాడుకోవాలని సామాజికవేత్త ఎక్క చంద్రశేఖర్ అన్నారు. మూసారంబాగ్ ఆరోరా పీజీ కాలేజీలో శనివారం జరిగిన సంస్కృత భారతీ, తెలంగాణ 5వ, ప్రాంత(రాష్ట్ర) సంస్కృత సమ్మేళన ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. వేదాలు, ఆయుర్వేదం, యోగా తెలుసుకునేందుకు మహా కుంభమేళాలకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ విధమైన భావనలు ప్రపంచ దేశాల్లో కలుగుటకు కారణం సంస్కృత భాష అన్నారు. ద్విశత సహస్రావధాని డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ మాట్లాడుతూ.. భారతీయులు స్వదేశీయులు కావాలని, భారతీయ భాష మాట్లాడటం, భారతీయ వస్తువులను కొనటం చేయాలన్నారు. హైకోర్టు జడ్జి టి. మాధవిదేవి మాట్లాడుతూ.. సంస్కృతం నేర్చుకుని సంస్కృతంలో తీర్పు చెప్పడానికి ప్రయత్నం చేస్తానన్నారు. అఖిల భారత బాలకేంద్ర ప్రముఖులు ఉపద్రష్ట వెంకట రమణ, పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో అమెరికా సంస్కృత భారతి అధ్యక్షుడు నటేశ జానకీరామ్, ప్రొఫెసర్ నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి


పార్కును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ

నాగోలు: డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ అన్నారు. డివిజన్ పరిధి మమతనగర్‌లోని నూతన పార్కును ఆదివారం ఆమె ఇన్‌స్పెక్టర్ సూర్యనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీవాసులు పార్కును సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చొరవ తీసుకుంటానన్నారు. అనంతరం కాలనీవాసులతో కలిసి పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, ప్రభావతి, సురేఖ, శ్రీనివాస్, రామ్మోహన్, శ్రీలత, మహేష్ శెట్టి, శ్రీనివాస్, బసవరాజు, సత్యం గౌడ్ పాల్గొన్నారు.

బురుజు మరమ్మతులకు వినతి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్‌లో ప్రసిద్ధి చెందిన చారిత్రక బురుజును మరమ్మతులు చేయించేలా చూడాలని కోరుతూ ఆదివారం మేయర్ చిగురింత పారిజాతనర్సింహారెడ్డికి బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలాపూర్‌లో ఉన్న చారిత్రక బురుజు శిథిలావస్థకు చేరిందని, మరమ్మతులు చేపడితే చారిత్రక కట్టడాలు నేటి తరానికి అందించినవారమవుతామన్నారు. బురుజు దిగువన వెలిసిన అమ్మవారి గుడికి కూడా మరమ్మతులు చేపట్టి భక్తులకు దర్శనం కలిగించేలా చూడాలని కోరారు. బురుజుతో పాటు గ్రామంలో ఉన్న యూత్ భవనాన్ని కూడా విశాలం చేసేందుకు అలాగే అక్కడే గణపతి నవరాత్రుల సమయంలో సెక్యూరిటీ భద్రతకు వస్తున్న పోలీసులకు, ఇతర సిబ్బందికి వసతి కల్పించేలా మరో గదిని నిర్మించుకునేలా నిధులు మంజూరి చేయించాలని మేయర్‌కు విన్నవించామన్నారు. నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని మేయర్ పారిజాత హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శివాలయ కమిటీ చైర్మన్ టేకుల శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, వంగేటి సుధాకర్ రెడ్డి, సంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కళ్లెం సాయి, ఎస్.ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుంట సత్యనారాయణ రెడ్డి, పన్నాల వేణుగోపాల్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, దుబ్బ చింటు తదితరులు ఉన్నారు.


మేయర్ పారిజాతకు వినతిపత్రం ఇస్తున్న గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు

సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహేశ్వరం: మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2010-011లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం గ్రామ పరిధిలోని బస్వ జంగయ్యగౌడ్ ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 14 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. తమ తోటి చదువుకున్న విద్యార్థులు ఎవరైనా ఆపదలో ఉంటే వారికి తమ బ్యాచ్ తరపున సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరేందర్, ఉపాధ్యాయులు భారీ, రాకేశ్, హరిదాస్, అశోక్, ప్రవీణ్, మంగ, పద్మ, మాధవి, పూర్వ విద్యార్థులు రాజేశ్‌నాయక్, శివశంకర్, శివకుమార్, రాఘవులు, నరేశ్, చంద్రశేఖర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే ఆందోళనలు చేస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

చంపాపేట: ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఎల్‌బీనగర్ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ సుధాకర్ హెచ్చరించారు. ఆదివారం చంపాపేటలోని శిల్పి రెస్టారెంట్‌లో ఏర్పాటు చేసిన ఫిబ్రవరి 7న నగరంలో మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వేల గొంతుకలు..లక్ష డప్పుల మహాసభ సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుండటంతో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఎస్సీ యువత ఉద్యోగాలు కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఎస్సీలోని ఉప కులాల యువతకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సముచిత న్యాయం, స్థానం దక్కాలంటే ఏబీసీడీలుగా వర్గీకరణ చేయాలన్నారు. ఎస్సీల వర్గీకరణకు మద్దతు ఇవ్వని పార్టీలకు రాబోయే రోజులలో గుణపాఠం చెబుతామన్నారు. వేల గొంతుకలు...లక్ష డప్పుల మహా సభకు పెద్ద ఎత్తున ఎస్సీ ఉపాకులాలతో పాటు వర్గీకరణకు మద్దతు ఇచ్చే బీసీ కులాల నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, దుర్గయ్య, యాదగిరి, శ్యాంసుందర్, పిడికిలి రాజు, కొండల్, శ్రీధర్, ఎంఆర్‌పీఎస్ నేతలు బైగళ్ళ రాము, సైదులు పాల్గొన్నారు.

సాగు భూములకే రైతుభరోసా

తహసీల్దార్ సైదులు

మహేశ్వరం: సాగుకు యోగ్యత ఉన్న భూములకే రైతు భరోసా వర్తిస్తుందని తహసీల్దార్ సైదులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఘట్టుపల్లి, ఆకన్‌పల్లి, భాగ్ మంఖాల్ గ్రామాల్లో రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం ఆయన రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగుకు యోగ్యత లేని భూములకు రైతు భరోసా దక్కదన్నారు. ప్రధానంగా రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైస్ మిల్స్, కంపెనీలు ఉన్న భూములు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములు, చెరువులు, కుంటలలో ఉన్న భూములకు రైతు భరోసా వర్తించదన్నారు. భూములను గుర్తించేందుకు రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఫీల్డ్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అంతకుముందు గ్రామాల్లో పలు భూములు, రికార్డులు, మ్యాపులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నవత, ఆర్‌ఐలు స్వర్ణకుమారి, పావని, సీనియర్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల పేర్లు ఉర్దూలో ఉండేలా చూడాలి

నాంపల్లి: నగరంలోని పోలీస్‌స్టేషన్ల పేర్లు ఉర్దూ భాషలో ఉండేలా చొరవ చూపాలని బజ్ మే కష్మాన్ లిటరరీ అసోసియేషన్ సలహాదారు, న్యాయవాది మహ్మద్ అసద్ అలీ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నగరంలోని అనేక పోలీస్‌స్టేషన్ల బోర్డులపై పేర్లు తెలుగు, ఇంగ్లిష్ భాషల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. కొన్నింటి బోర్డుల్లో ఉర్దూలో పేర్లు ఉన్నప్పటికీ అవి తప్పుల తడకగా ఉన్నట్లు వివరించారు. తప్పులను వెంటనే సవరించాలని, లేనిచోట కొత్తగా ఉర్దూలో చేర్చాలని సూచించారు.

వేలాడుతున్న విద్యుత్ తీగలు.. చోద్యం చూస్తున్న అధికారులు


వేలాడుతున్న విద్యుత్ తీగలను చూపిస్తున్న కాలనీవాసులు

మన్సూరాబాద్: వేలాడుతున్న విద్యుత్ తీగలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధి బాలాజీనగర్‌కాలనీలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని కాలనీవాసుల ఫిర్యాదు మేరకు ఆదివారం ఆయన కాలనీలో పర్యటించి స్థానికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా విద్యుత్ తీగలు వేలాడుతు ప్రమాదకరంగా ఉన్నాయని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కై ముడుపులు అందే పనులకు మాత్రమే అధికారులు పనులు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అపార్ట్‌మెంట్‌వాసులకు ప్రాధాన్యం..

ప్రజలకు సేవలు అందించాల్సిన విద్యుత్ అధికారులు ఆదాయమే ముఖ్యంగా వ్యవహరిస్తూ అపార్ట్‌మెంట్‌వాసులకు ప్రాధాన్యం ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంఈ రెడ్డి గార్డెన్స్ ఎదురుగా ఉన్న బహుళ అంతస్తుల భవనాలకు అడ్డుగా ఉన్నాయని విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డు మధ్యలో వేయటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సరిచేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి, శ్రీశైలం, కృష్ణగౌడ్, యాదగిరిగౌడ్, జనార్ధన్‌రెడ్డి, డాక్టర్ దశరథ్, శంకర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఉమా, సువర్ణ, యశోద, రామేశ్వరీ పాల్గొన్నారు.